# ఎకో పార్క్ నిర్మాణానికి నిధులు కేటాయించాలి

- మంత్రి కొండా సురేఖను కలిసిన ఎమ్మెల్యే జారె ఆదినా రాయణ..
- అశ్వారావుపేట అభివృద్ధికి మరో కీలక అడుగు...



10

DD9 వార్త
తెలుగు దినపత్రిక
శనివారం 21-03-2026

భద్రాచలం (ఎటపాక), మార్చి 20 డిడి9 వార్త:





# భద్రాద్రి గోదావరి లో విషాదం

## గోదావరిలో గల్లంతయిన 5 గురు ఇంజనీరింగ్ విద్యార్థులు

- ముగ్గురు ఇంజనీరింగ్ విద్యార్థులు మృతి.. మరో ఇద్దరి కోసం గాలింపు
- మృతుల్లో భద్రాద్రి వాసి చారుగుండ్ల శ్రీకర్
- సెల్ఫీ సరదా.. ఐదుగురి ప్రాణాల మీదకు..
- శ్రీరాముడిని దర్శించుకున్న కొద్దిసేపటికే ప్రమాదం
- ఉగాది వేళ ఇళ్లల్లో తీరని శోకం

10

వారంతా రేపటి పౌరులు.. ఉన్నత చదువులు చదువుతూ తల్లిదండ్రుల కలలను నిజం చేయాల్సిన యువకులు. ఉగాది సెలవులను సరదాగా గడుపుదామని భద్రాద్రి రామయ్య చెంతకు వస్తే.. మృత్యువు గోదావరి రూపంలో కబళించింది. నదిలో స్నానానికి దిగి ఐదుగురు విద్యార్థులు గల్లంతు కాగా.. ముగ్గురు విగతజీవులుగా తేలారు. మరో ఇద్దరి ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ హృదయవిదారక ఘటన భద్రాచలం శివారు ఎటపాక మండలం పురుషోత్తపట్నం సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది.

## స్నైపర్ డాగ్‌తో విస్తృత తనిఖీలు

- పస్రా ఎస్సై, తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు



8

**గోవిందరావుపేట, మార్చ్ 20 (డి డి 9 వార్త) :**

మత్తు పదార్థాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యల భాగంగా ములుగు జిల్లాలో పోలీసులు విస్తృత స్థాయి తనిఖీలు చేపట్టారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాలు, డీఎస్పీ కిషోర్ కుమార్ సూచనల మేరకు, సీఐ దయాకర్ పర్యవేక్షణలో పస్రా ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో శుక్రవారం, పస్రా కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.



5

# అకాలవర్షం.. మేడారం అతలాకుతలం.. !!

గద్దెలచుట్టు.. ఇండ్లలోకి వరదనీరు..

# అక్షర సేద్యానికి భారీ నిధులు!!




9

- రంగానికి రూ. 26,674 కోట్లు
- చదువుల తల్లికి బంగారు హారం
- అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రభుత్వ విద్యకు కొత్త రూపు

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో 4 వ వార్డ్ కౌన్సిలర్

- 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో పాల్గొన్న గుంటోజు పావని నిరంజన్ చారి.
- మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, ములుగు మున్సిపాలిటీ చైర్పర్సన్ చింతనిప్పల చంద్రకళ బిక్షపతి సూచన
- అంగన్వాడీ కేంద్రానీ సందర్శించిన 4 వ వార్డు కౌన్సిలర్

**డి డి 9 వార్త, ములుగు :**

ములుగు పట్టణ కేంద్రంలోని 4 వ వార్డు నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏర్పాటు చేసిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా అంగన్వాడీ కేంద్రానీ సందర్శించి ఆరోగ్యలక్ష్మి పథకం గురించి వివరించారు.ఈ సందర్భంగా గుంటోజు పావని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రతి గ్రామంలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ఏర్పాటు చేయడం జరిగింది. అని, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఆరోగ్య లక్ష్మి పథకం కింద పిల్లలు గర్భిణీలు మరియు బాలింతలకు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా పాలు మరియు గుడ్లు బాలామృతం ప్యాకెట్లను అందజేస్తున్నామని రాష్ట్ర మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క మహిళా శిశు సంక్షేమ శాఖపై ప్రత్యేక శ్రద్ధ చూపించి అంగన్వాడి కేంద్రాలలో పిల్లలు బాలింతలు అవసరమైన పోషక పదార్థాలు బాలామృతం ప్యాకెట్లను అందజేస్తున్నామని పిల్లలకు యూనిఫార్మ్స్ కూడా మహిళా సంఘాల ద్వారా కుట్టించి ఇస్తున్నామని అంగన్వాడి కేంద్రాలలో సన్నబియ్యంతో మధ్యాహ్న భోజన పథకాన్ని పౌష్టిక విలువలు గల చిరుధాన్యాలను పిల్లలకు అందజేస్తున్నామని ఈ అవకాశాన్ని బాలింతలు మరియు పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ సమస్యలను కూడా ఎప్పటికప్పుడు మంత్రిగారి దృష్టికి తీసుకుపోయి పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నామని పావని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సుభద్ర, మాధవి, లక్ష్మీకాంతం, మరియు హెల్పర్ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్జీ1 జియం కార్యాలయంలో ఉగాది వేడుకలు

- ఉద్యోగులకు పచ్చడి పంపిణీ
- “శ్రీ పరాభవ నామ సంవత్సరం” శుభాకాంక్షలు తెలిపిన జియం లలిత్ కుమార్
- సింగరేణి సిబ్బందితో కలిసి ఘనంగా నిర్వహణ

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 19 (డిడి9 వార్త):**

తెలుగు నూతన సంవత్సరం “శ్రీ పరాభవ నామ సంవత్సరం” ఉగాది సందర్భంగా రామగుండం ఏరియా1 జియం కార్యాలయం సమావేశ హాల్లో ఘనంగా ఉగాది వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్జీ1 జియం లలిత్ కుమార్ సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, అధికారులు, సూపర్వైజర్లు, యూనియన్ ప్రతినిధులు మరియు పుర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జియం కార్యాలయం ఉద్యోగులకు ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ ఆనందంగా ఉత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా జియం లలిత్ కుమార్ మాట్లాడుతూ... సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధ ప్రకాశ్ జ్యోతి, ఉగాది శుభాకాంక్షల సందేశాన్ని అందరికీ తెలియజేశారు. “శ్రీ పరాభవ నామ సంవత్సరం ప్రతి ఒక్కరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు అందించాలని కోరుకుంటున్నాను” అని పేర్కొన్నారు. ఉగాది పండుగ వసంత ఋతువులో వచ్చే మార్పుకు సంకేతమని, మనమూ మార్పుకు అనుగుణంగా మన ఆలోచనలు, నడవడిని మార్చుకొని కొత్త ఆరంభాలకు స్వాగతం పలకాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామగుండం రీజియన్ క్వాలిటీ జనరల్ మేనేజర్ సుజోయ్ మజుందార్, ఏజీఎం క్వాలిటీ నాగేశ్వర్ రావు, ఏజెంట్ చిలుక శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ ఎం. రవీందర్ రెడ్డి, సిఎంవోయిఏ ప్రతినిధి క్రాంతి కుమార్, జీఎం ఆఫీస్ ప్రతినిధి ఏఐటీయూసీ ఇజ్జగిరి రాజు, డిజిఎం ఫైనాన్స్ ధనలక్ష్మి బాయి, వివిధ శాఖాధిపతులు, అధికారులు, జిఎం కార్యాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




# వడదెబ్బపై వలస కూలీలకు అవగాహన కార్యక్రమం

**వాజేడు, మార్చి 20 (డీడీ9 వార్త):**

పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఈరోజు వ్యవసాయ క్షేత్రాల్లో పనిచేస్తున్న వలస కూలీలకు వడదెబ్బ, వడగాలులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ తరుణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ వడదెబ్బ ఒక అత్యవసర వైద్య పరిస్థితి అని తెలిపారు. వడదెబ్బకు గురైన వ్యక్తుల్లో అయోమయం, గందరగోళం, ఆందోళన, చిరాకు, మూర్ఛ, కోమ వంటి లక్షణాలు కనిపించవచ్చని వివరించారు. అలాగే వేడి, ఎరుపు, పొడి చర్మం, తలనొప్పి, కండరాల బలహీనత, తిమ్మిరి, వికారము, వాంతులు, హృదయ స్పందనలు మరియు శ్వాస వేగం పెరగడం వంటి లక్షణాలు ఉంటాయని పేర్కొన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల మధ్య ఎండలో బయటకు రావద్దని, ఆ సమయంలో శారీరక శ్రమతో కూడిన పనులను నివారించాలని సూచించారు. చెప్పులు లేకుండా బయటకు వెళ్లరాదని, మద్యం, టీ, కాఫీ, కార్బోనేటెడ్ పానీయాలు, అధిక చక్కెర కలిగిన పానీయాలను తాగవద్దని తెలిపారు. నిల్వ చేసిన ఆహారం మరియు అధిక మాంసాహారం తీసుకోవద్దని హెచ్చరించారు. దాహం లేకపోయినా తరచూ నీరు త్రాగాలని, ఓఆర్ఎస్ ద్రావణాలు ఉపయోగించాలని, నిమ్మరసం, మజ్జిగ, పండ్ల రసాలు వంటి ద్రవాలను తీసుకోవాలని సూచించారు. పుచ్చకాయ, కర్బూజా, దోసకాయ వంటి అధిక నీటి శాతం కలిగిన పండ్లు, కూరగాయలు తీసుకోవాలని తెలిపారు. లేత రంగు, సడలైన కాటన్ దుస్తులు ధరించడం, తలను టోపీ లేదా గుడ్డతో కప్పుకోవడం మంచిదని సూచించారు. శిశువులు, చిన్నపిల్లలు, గర్భిణీలు, వృద్ధులు, ఆరుబయట పనిచేసే కూలీలు, గుండెజబ్బులు లేదా అధిక రక్తపోటు ఉన్నవారు వడదెబ్బకు ఎక్కువగా గురయ్యే ప్రమాదం ఉందని వివరించారు. చల్లటి వాతావరణం నుంచి వేడి ప్రాంతాలకు వచ్చిన వారు శరీరాన్ని క్రమంగా అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ వేణుగోపాలకృష్ణ, హెచ్ఏ తిరుపతి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.





# గోదావరిఖనిలో ఘనంగా ఉగాది వేడుకలు

- హిందూ వాహిని ఆధ్వర్యంలో పచ్చడి పంపిణీ
- మేయర్ మహంకాళి స్వామి చేతుల మీదుగా ప్రారంభం
- భారీగా పాల్గొన్న ప్రజలు

**పెద్దపల్లి బ్యూరో, మార్చి19 (డిడి9 వార్త):**

తెలుగు నూతన సంవత్సరం పరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా గోదావరిఖని హిందూ వాహిని శాఖ ఆధ్వర్యంలో ప్రధాన చౌరస్తాలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి ముఖ్య అతిథిగా హాజరై ఉగాది వేడుకలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ... తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయోజక్ రాగం శ్రీధర్, కొండ ప్రేమ, స్వరాజిత్, రిషి, రిషిక్ తదితరులు పాల్గొన్నారు. హిందూ వాహిని కార్యకర్తలు మరియు అధిక సంఖ్యలో ప్రజలు హాజరై ఉగాది ఉత్సవాన్ని విజయవంతం చేశారు.





# నల్లగుంట సర్పంచి ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు

- గ్రామాభివృద్ధి అందరి బాధ్యత
- సర్పంచి భూక్య శ్రీదేవి శంకర్ నాయక్

**డి డి 9 వార్త, ములుగు :**

నల్ల గుంట గ్రామంలో తెలుగు సంవత్సరాది ఉగాదిని పురస్కరించుకొని రామాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ పరాభవ నామ సంవత్సరాన్ని పురస్కరించుకొని రామాలయంలో గ్రామస్తులంత హాజరై ఉగాది పచ్చడి స్వీకరించడం జరిగింది . తర్వాత నల్ల గుంట గ్రామ దేవాలయాల అభివృద్ధి కమిటీ గ్రామ సర్పంచ్ భూక్య శ్రీదేవి శంకర్ నాయక్ ఆధ్వర్యంలో మరియు గ్రామస్తులు ఆధ్వర్యంలో అధ్యక్షునిగా జనగాం రవి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది వర్కింగ్ ప్రెసిడెంట్ గా పిన్ రెడ్డి సంజీవరెడ్డిని ఉపాధ్యక్షులుగా శానం రఘు ని బొజ్జం జయ ని కోశాధికారిగా కాంతాల నరసింహారెడ్డి ని ప్రధాన కార్యదర్శిగా సాద రమేష్ ని కార్యదర్శులుగా రామగిరి శ్రీనివాస్ ని పెంచాల దీపక్ ని బూస సంతోష్ ని గౌరవ అధ్యక్షులు గా మందల చిన్న వెంకటరమణారెడ్డిని సలహాదారులుగా 14 మందిని సభ్యులుగా 30 మందిని అన్ని కులాల నుండి తీసుకోవడం జరిగింది ఈ కమిటీ సభ్యులను గ్రామస్తులంతా ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది. ఈ కమిటీ సభ్యులను కండువాలతో మన నల్ల గుంట గ్రామానికి చెందిన ఎన్ ఆర్ ఐ*పెంచాల రాజేష్ ఘనంగా సన్మానించడం జరిగింది . మీరు గ్రామ దేవాలయాల అభివృద్ధికి పాటుపడాలని రాజేష్ సూచన చేయడం జరిగినది ఈ కమిటీ సభ్యులచే కొండ్ల కృష్ణమూర్తి సార్ ప్రమాణ స్వీకారం చేయించడం జరిగినది. అనంతరం నూతన అధ్యక్షుడు జనగాం రవి మాట్లాడుతూ మీరు మాపైన పెట్టిన బాధ్యతలను మేము ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఎలాంటి ద్వేషాలకు పోకుండా అందరిని కలుపుకొని మన గ్రామ దేవాలయాల అభివృద్ధికి గ్రామస్తుల సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా గ్రామస్తులు అందరికీ మాట ఇవ్వడం జరిగింది. అనంతరం పంచాంగ శ్రవణ కార్యక్రమం ఘనంగా జరిగినది ఈ కార్యక్రమంలో నల్లగుంట గ్రామస్తులు భజన మండలి భక్తులు హాజరై పరాభవ నామ సంవత్సరాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.



# మిల్లర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ
## డైరీ ఆవిష్కరించిన బాదం ప్రవీణ్

**డి డి 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లా కేంద్రంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో శ్రీ పరాభవనామ తెలుగు నూతన సంవత్సర ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ డైరీని ఆవిష్కరించిన ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్, కార్యదర్శి సహోదరు రెడ్డి, కోశాధికారి ఎలగందుల మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్ ఉపాధ్యక్షులు అక్కల రగోతం సహాయ కార్యదర్శులు దేగల భద్రయ్య, వి ఎన్ రెడ్డి గౌరవ సలహాదారులు రామిని శ్రవణ్, వల్లాల అనిల్ కుమార్ ,మాజీ కోశాధికారి ఆరే విజయేందర్ రైస్ మిల్లర్లు రాజేష్ ,నాగరాజు, అరవింద్, ప్రదీప్ రెడ్డి పాల్గొన్నారు.





## మణుగూరు లో భక్తిశ్రద్ధలతో ఉగాది వేడుకలు..

- **అంబేద్కర్ సెంటర్ లో నిర్వహించిన ఉగాది సంబరాలు..**
- **పంచాంగ శ్రవణం లో పాల్గొన్న డీఎస్పీ రవీందర్ రెడ్డి..**

**మణుగూరు. మార్చి 20(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు పట్టణం లోని అంబేద్కర్ సెంటర్ వద్ద శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉగాది పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఆధ్యాత్మిక కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. పి వి కాలనీ రామభక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన సంకీర్తనలు, హనుమాన్ చాలీసా పఠనం భక్తులను అలరించాయి. స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నూతన సంవత్సరానికి భక్తి పూర్వక స్వాగతం పలుకుతూ.. ఒకరికి ఒకరు పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ భక్తి పారవశ్యక ఆధ్యాత్మిక (పంచాంగ శ్రవణం) లో మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, సమితిసింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్,తదితరులు పాల్గొన్నారు.



## ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే పాయంకు శుభాకాంక్షల వెల్లువ..



- **అధికారులు,పార్టీ నేతలు,శ్రేయోభిలాషుల నుండి శుభాకాంక్షలు అందుకున్న ఎమ్మెల్యే..**

**మణుగూరు. మార్చి 20(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం నాడు ఉగాది పండుగను పురస్కరించుకుని నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు,అధికారులు, రాజకీయ నాయకులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను మర్యాద పూర్వకంగా కలిసి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు మణుగూరు తహసీల్దార్ నరేష్, డీఎస్పీ రవీందర్ రెడ్డి, సిఐ నాగబాబు, ఎస్ఐ శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఉగాది పర్వదినం సందర్భంగా.. మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దొబ్బల వెంకటప్పయ్య,పాలమూరి రాజు,కాటబోయిన నాగేశ్వర రావు, సమితి సింగారం గ్రామ పంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉపసర్పంచ్ గాండ్ల సురేష్,INTUC రాష్ట్ర నాయకులు సామా శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొని ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు.



# పద్మావతి కాలనీ పగ్గాలు చేపట్టిన నాగండ్ల!!

- **కష్టానికి ఫలితంగా అధ్యక్షులుగా ఏకగ్రీవ ఎన్నిక**
- **ఉగాది పర్వదినాన ఘనంగా ప్రమాణ స్వీకార మహోత్సవం**
- **రోల్ మోడల్ కాలనీగా తీర్చిదిద్దడమే లక్ష్యం**
- **అన్ని విషయాల్లో ఆదర్శంగా మారుస్తాం**
- **సమాజ సేవలో ప్రథమంగా నిలుస్తాం**
- **స్థానిక కార్పొరేటర్ సహకారంతో ముందుకు సాగుతాము**
- **కాలనీ ప్రెసిడెంట్ డా.రవి కుమార్ నాగండ్ల**

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 20 (డిడి9 వార్త):**

సేవలో నిరంతరం తపించే గుణం, కాలనీ అభివృద్ధిపై స్పష్టమైన విజన్, అందరినీ కలుపుకుపోయే తత్వం.. ఇవన్నీ వెరసి డాక్టర్ రవి కుమార్ నాగండ్లని పద్మావతి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్ష పీఠంపై ఏకగ్రీవంగా కూర్చోబెట్టాయి. గత కొన్నేళ్లుగా కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన అలుపెరుగని పోరాటం, ప్రజల పట్ల చూపే నిరంతర శ్రద్ధకు ఫలితంగా ఈ రోజు కాలనీ పగ్గాలు ఆయన హస్తగతమయ్యాయి. ఆయన ఎన్నిక కేవలం ఒక పదవిని భర్తీ చేయడం మాత్రమే కాదు, పద్మావతి కాలనీని నగరం మొత్తానికి ఒక "రోల్ మోడల్"గా మార్చే సరికొత్త అధ్యాయానికి శ్రీకారం అని స్థానికులు భావిస్తున్నారు. ఈ మేరకు ఉగాది పర్వదినాన కాలనీ వాసుల సమక్షంలో అత్యంత ఘనంగా ఆయన ప్రమాణ స్వీకార మహోత్సవంతో ఈ నూతన శకం ప్రారంభం అయింది. ఈ సందర్భంగా డాక్టర్ నాగండ్ల తన మనోగతాన్ని వెల్లడిస్తూ..... కేవలం మౌలిక సదుపాయాల కల్పనకే పరిమితం కాకుండా, ప్రతి విషయంలోనూ పద్మావతి కాలనీని రాష్ట్రంలోనే ఒక ఆదర్శవంతమైన కాలనీగా నిలబెడతామని ఉద్ఘాటించారు. "అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, డ్రైనేజీలే కాదు.. ప్రజల మధ్య ఐక్యత, సామాజిక బాధ్యత, పచ్చని పర్యావరణం" అని ఆయన పేర్కొన్నారు. స్థానిక కార్పొరేటర్ సాగి సంతోష్ రావు యొక్క పూర్తి సహకారంతో ప్రభుత్వ పథకాలను కాలనీ గడప గడపకూ చేరవేసేలా, పెండింగ్‌లో ఉన్న ప్రతి పనిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. సమాజ సేవలో ఎప్పుడూ ప్రథమంగా నిలుస్తూ, పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేయడమే తన అంతిమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కాలనీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తూ, సుందరమైన, సురక్షితమైన కాలనీగా తీర్చిదిద్దే ఈ మహా యజ్ఞంలో తాను సైనికుడిలా పనిచేస్తానని డాక్టర్ రవి కుమార్ నాగండ్ల ప్రకటించారు. ఈ మార్పు చూసి పద్మావతి కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ, నాగండ్ల నాయకత్వంలో కాలనీకి మహర్దశ పడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈయనతో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ కాస సత్యనారాయణ, జనరల్ సెక్రెటరీ రాచర్ల శ్రీనివాస్, ట్రెజరర్ పెరటి రవీందర్ రెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులు సైతం ప్రమాణ స్వీకారం చేశారు.






# ఎన్‌టీపీసీలో ఘనంగా ఉగాది వేడుకలు

- **'శ్రీ పరాభవ నామ సంవత్సరం'కు స్వాగతం**
- **ముఖ్య అతిథిగా ఈడీ చందన్ కుమార్ సమంత**

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 19 (డిడి9 వార్త):**

రామగుండం, మార్చి 19: 'శ్రీ పరాభవ నామ సంవత్సరం' ప్రారంభాన్ని సూచించే ఉగాది పండుగను ఎన్‌టీపీసీ రామగుండం మరియు తెలంగాణ స్టేషన్స్ రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలోని జ్యోతికా వెల్ఫేర్ అసోసియేషన్ ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఈడీ (ఆర్ & టీ) చందన్ కుమార్ సమంత ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ వేడుకలో ముఖుల్ రాయ్, జీఎం (ఓ & ఎం), టీఎస్టీపీఎస్; మనీష్ అగర్వాల్, జీఎం (ఓ & ఎం), ఆర్ఎస్టీపీఎస్; బిజోయ్ కుమార్ సిక్దార్, ఏజీఎం (హెచ్ఆర్) పాల్గొన్నారు. అలాగే ఎన్‌టీపీసీ కార్మిక్ సంఘ్, ఎన్‌టీపీసీ మజ్దూర్ సంఘ్, ఎన్ఇఏఆర్ (ఎన్‌టీపీసీ ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ ఆఫ్ రామగుండం) ప్రతినిధులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో టౌన్‌షిప్ దేవాలయ పూజారి ఉగాది పండుగ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం పంచాంగాన్ని చదివి రాశి, నక్షత్రాలు, గ్రహాల గమనాలు తదితర అంశాలు రాబోయే సంవత్సరంలో ఎన్‌టీపీసీ అభివృద్ధి, శ్రేయస్సుపై చూపే ప్రభావాన్ని వివరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి చందన్ కుమార్ సమంత ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు శుభాభినందనలు తెలిపారు. "పని అంటే పూజ" అనే సిద్ధాంతాన్ని గుర్తుచేస్తూ ప్రతి ఒక్కరూ నిబద్ధతతో, అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఉగాది పండుగ ద్వారా వచ్చే సానుకూల శక్తిని సంస్థ విజయంగా మలచాలని సూచించారు. పంచాంగ శ్రవణం అందించిన పూజారిని అభినందిస్తూ, ఈ కార్యక్రమాన్ని సమగ్రతతో నిర్వహించిన జ్యోతికా వెల్ఫేర్ అసోసియేషన్‌ను ప్రశంసించారు. కార్యక్రమం చివర్లో అందరికీ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో కూడిన కొత్త సంవత్సరాన్ని ఆకాంక్షిస్తూ ఆనందోత్సాహాల మధ్య ముగిసింది.








# పేలిన డ్రోన్ బ్యాటరీ భయాందోళనలకు గురైన ప్రజలు.

**గుండాల మార్చి 20 (డి డి 9 వార్త)**

గుండాల మండలం కొమ్ముగూడెం గ్రామంలో వాగబోయిన నరసింహారావు ఇంట్లో పేలిన డ్రోన్ బ్యాటరీ వివరాల్లోకెళ్తే నరసింహారావు అనే రైతు, ఎస్ ఎ జి, అనే కంపెనీ డ్రోన్ ని అప్పు చేసి ముగ్గురు రైతులు 4,00000 రూ: కొనుగోలు చేయడం జరిగింది, డ్రోన్ ప్రాబ్లం ఉండటం వలన డ్రోన్ నుంచి బ్యాటరీ వేరు చేసి ఉదయం వరంగల్ తీసుకుని వెళ్దామని ఉన్న క్రమంలో ఉదయం 8:30 గంటల సమయంలో డ్రోన్ నుంచి అకస్మాత్తుగా మంటలు వచ్చి పెద్ద శబ్దంతో ఒక్కసారి ప్రజలు ఉలిక్కి పడేలా పేలడం దాని పక్కనే ఉన్న డ్రోన్ చార్జర్ కూడా మంట అంటుకొని చార్జర్ కూడా కాలిపోవడం జరిగింది ఇంటి దర్వాజా కూడా నిప్పు అంటుకోవడం జరిగింది ఉదయం కావడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండి వెంటనే ఇంటికి అంటుకున్న మంటలను ఆర్పడం జరిగింది, ఈ ప్రమాదం వలన రైతుకు, బ్యాటరీ 60,000 వేల రూ ₹ చార్జర్ 50,000 ₹ 110000 నష్టం



వాటిల్లందని ప్రభుత్వం ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.

# అకాలవర్షం,,,మేడారం అతలాకుతలం,,!!

- గద్దెలచుట్టు,,ఇండ్లలోకి వరదనీరు,,
- రాళ్లవర్షా నికి భయాందోళనలో ప్రజలు,,,
- ఎన్నడులేనివిధంగా వర్షం కురిసె,,,
- సైడు కాలువల్లో వరద నీరు చేరి అద్వాన్నంగా మారె,,,
- సాయకచర్యలు చేపట్టిన సర్పంచు పీరీల భారతి -వెంక న్న,,,
- జె సి బి మిషన్ తొసైడుకాలు వల్లో నీరు,,మట్టితొలగించె,,,

**ఏటూరునాగారం క్రైం డిడి9 వార్త మార్చి 20**

ఉన్నట్టుండి ఏజెన్సీలో అకాలవర్షం గాలిదుమారం లేచింది,ఈదురుగాలులతొ కూడి అకాలవర్షం కురవడం మూలంగా తాడ్వాయి,,మేడారం ఊరట్టం,,కాటాపురం ఏరియలలో కురిసిన అకాలవర్షానికి ప్రజలు అతలాకుతలమయ్యారు మేడారం,,ఊరట్టంలొ కుండపోతగా వర్షంకురుస్తూ,,రాళ్లు పడ్డాయి భీవత్సవంగా రాళ్లుపడటం మూలంగా ప్రజలు రైతులు, పిల్లలు యువకులు, మహిళలు వర్షంతగ్గుముఖం పట్టేదాక ఇండ్లనుంచి బయటకు రాలేకపోయారు సాయంత్ర 5 గంటలకు ప్రారంభమైన వడగండ్ల వర్షంగంటన్నర పాటుకురిసింది మేడారంలో దేవతలగద్దెలచుట్టు సమీపంలోని ఇండ్లచుట్టు వరదనీరు చేరింది ఇండ్లలోకికూడచేరింది గోదావరి ఉప్పొంగిన చందంగా వరదరావడం మూలంగా గ్రామస్తులంతా భయందోళనకు గురయ్యారు మళ్లీమేడారానికి ముప్పువాటిల్లిందా? అనె సందేహాలు వ్యక్తం అయాయి, గడసిన మూడెండ్ల కిందటకూడా ఇలాగె భీకరమైన కుండపోతవర్షం కురిసింది,,

**సాయకచర్యలు చేపట్టినమేడారం సర్పంచు,,!!**

మేడారంలో అకాలవర్షం కురిసి ఇండ్లలోకి వరదచేరింది ఈవిషయంతెల్సుకుని సర్పంచు పీరీలభారతివెంకన్న గ్రామంలొ పర్యటించారు పరిస్తితులను సమీక్షీంచారు, సైడుకాలువల్లొకి వరద,,చెత్త చెదారంచేరింది, జె సి పి మిషన్ సాయంతొ సైడుకాలువల్లొ చెత్తను, మట్టిని తొలగించారు ఇండ్లలోకి చేరినవరదనీరు బయటకు పోయెందుకు కాలువలు తీయించారు,,సాయంత్రంనుంచి చీకటిపడె దాకసాయకచర్యలను చేపట్టిచేయించడంతొ ప్రజలు కొంచెంఊపిరి పీల్చుకున్నారు, గతంలొ కూడ ఇదేవిధంగా ఉపద్రవం వచ్చినట్లు కుండపోతవర్షం కురిసి గ్రామాన్ని వరదనీరు మంచత్తింది ఇంకా ఆ భయం నుంచితేరుకోలేదు

**ఏ మాత్రం పట్టించుకోని అధికారులు,,?**

మేడారంలో అకాలవర్షం కురిసి ఇండ్లలోకి వరదచేరింది మరొకవైపున రాళ్లుపడ్డాయి ఊరట్టంలొ రాళ్లవర్షం కురిసింది అధికారులు మాత్రం ఇటువైపున కన్నెత్తిచూడలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు ఏశాఖ అధికారులు కూడారాలేదని, పోలీసులు కూడ గ్రామంలొ కనిపించలేని తెలిపారు వర్షం ఎక్కువైతె మాప్రాణాలు వరదలొ కొట్టుకు పవడమేనా చేసెదెమున్నదని ప్రశ్నిస్తున్నారు ప్రజలప్రాణాలు లేక్క లేకుండా ఉన్నాయని ఆరోపించారు,,











# మూడు దశాబ్దాల కృషికి గౌరవం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పూదరి

- కార్యకర్తల విశ్వాసమే బలం – జిల్లా రాజకీయాల్లో ముద్ర
- పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పూధర సత్తయ్య గౌడ్.



**పెద్దపల్లి బ్యూరో, మార్చి 20 (డీడీ9 వార్త)**

అంతర్గాం మండలం టిటిఎస్ అంతర్గాం వాసి పుదరి సత్తయ్య గౌడ్‌కు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి దక్కడం జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీకి అంకిత భావంతో పనిచేసిన నాయకుడిగా ఆయనకు ఈ బాధ్యతలు రావడం కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది. కార్యకర్తల మనసులు గెలిచిన నాయకుడు,సత్తయ్య గౌడ్ ఎప్పుడూ కార్యకర్తలతో సన్నిహితంగా ఉంటూ వారి సమస్యల పరిష్కారంలో ముందుండే నాయకుడు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకోవడం ఆయన ప్రత్యేకత. ఈ నైపుణ్యం తోనే మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు విశేష గుర్తింపు సంపాదించారు. 1990 నుంచి నిరంతర రాజకీయ ప్రయాణం.సత్తయ్య గౌడ్ రాజకీయ ప్రస్థానం 1990లో ప్రారంభమైంది.ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడిగా సేవలు,ఉమ్మడి రామగుండం బ్లాక్ కాంగ్రెస్2 అధ్యక్షుడిగా బాధ్యతలు,200506లో రచ్చబండ కమిటీ ఇంచార్జ్‌గా పని,ఉమ్మడి రామగుండం కాంగ్రెస్ అధ్యక్షుడిగా సేవలు 2011 నుంచి 7 సంవత్సరాలు అంతర్గాం మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా నాయకత్వం 201719 మధ్య చెన్నూరులో బూత్ లెవల్ రిటర్నింగ్ ఆఫీసర్‌గా కీలక బాధ్యతలు ఈ పదవులన్నింటిలో ఆయన పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారు. జిల్లా స్థాయిలో కీలక బాధ్యతలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఈర్ల కొమురయ్య ఉన్న సమయంలో జనరల్ సెక్రటరీగా సేవలు అందించారు. అనంతరం రాష్ట్ర, జిల్లా నాయకత్వం విశ్వాసాన్ని సంపాదించి, ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ నేతృత్వంలో రెండు సార్లు జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టడం ఆయన నాయకత్వానికి నిదర్శనం. పార్టీ బలోపేతమే లక్ష్యం, పలువురు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, బలోపేతమే తన ప్రధాన లక్ష్యమని అని స్పష్టం చేశారు. అనుభవానికి గుర్తింపు భవిష్యత్తుపై ఆశలు, మూడు దశాబ్దాలుగా పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన సత్తయ్య గౌడ్‌కు ఈ పదవి మరింత బాధ్యతను తెచ్చిందనీ పలువురు అన్నారు. ఆయన నాయకత్వంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని పార్టీ వర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

# ప్రపంచ పిచ్చుకల దినోత్సవం: పిచ్చుకల సంరక్షణకు ముందుకు రావాలి

- జీఎం డి. లలిత్ కుమార్
- కాలుష్యం, పట్టణీకరణతో తగ్గుతున్న పిచ్చుకలు
- అవగాహన పోస్టర్ ఆవిష్కరణ

**పెద్దపల్లి బ్యూరో, మార్చి20 (డిడి9 వార్త):**

ప్రపంచ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా (మార్చి 20) ఆర్జీ1 ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ డి. లలిత్ కుమార్ మాట్లాడుతూ, ఆధునిక జీవనశైలిలో భాగంగా మొబైల్ టవర్లు, కాలుష్యం, పచ్చదనం తగ్గిపోవడం వంటి కారణాలతో పిచ్చుకల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పర్యావరణ సమతుల్యతకు పిచ్చుకలు ఎంతో కీలకమని, వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇళ్ల వద్ద నీరు, గింజలు ఉంచడం, చెట్లు నాటడం, పిచ్చుకలకు అనుకూల వాతావరణాన్ని కల్పించడం ద్వారా వాటి సంఖ్యను పెంచవచ్చని తెలిపారు. పట్టణీకరణ కారణంగా పిచ్చుకలు గూళ్లు కట్టుకునే ప్రదేశాలు తగ్గిపోవడం కూడా వాటి అంతరించిపోవడానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ చిన్నచిన్న చర్యల ద్వారా పిచ్చుకలను కాపాడాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్జీ1 జీఎం డి. లలిత్ కుమార్ , గ్రీన్ వారియర్ జె.వి.ఎస్. చంద్రశేఖర్, రిటైర్డ్ సింగరేణి ఉద్యోగితో కలిసి అటవీ శాఖ రూపొందించిన పిచ్చుకల సంరక్షణ అవగాహన పోస్టర్‌ను ఆర్జీ1 జీఎం కార్యాలయంలో ఆవిష్కరించారు.



# ఆర్జీ1 జీఎం కార్యాలయంలో 2025–26 ఆర్థిక సంవత్సర సమీక్ష సమావేశం

- ఫైనాన్షియల్ ఇయర్ క్లోజింగ్‌పై దృష్టి – పెండింగ్ ఆర్థిక అంశాల పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళిక

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 20 (డిడి9 వార్త):**

ఈరోజు ఆర్జీ1 జీఎం కార్యాలయం సమావేశ హాల్లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అకౌంట్ బుక్స్ ముగింపు అంశంపై విస్తృతంగా చర్చించారు. గనుల వారీగా పెండింగ్‌లో ఉన్న ఆర్థిక అంశాలను సమగ్రంగా సమీక్షించి, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికపై అధికారులు వివరంగా చర్చించారు. ఈ సందర్భంగా సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీ ఏ. క్రాంతి కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆర్థిక అంశాలను విశ్లేషణాత్మకంగా వివరించారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు, ఉద్యోగులకు జీఎం సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జీఎం డి. లలిత్ కుమార్, ఎస్.ఓ టు జీఎం కె. చంద్రశేఖర్, జీడీకే11 ఏజెంట్ సి.హెచ్. శ్రీనివాస్, డీజీఎం (ఫైనాన్స్) ఎస్. ధనలక్ష్మి బాయి, ఓసీ5 పి. వో రమేష్, ఏరియా ఇంజనీర్ రామ్మోహన్ రావు, అధికారులు మోహన్ రావు, రవీందర్ రెడ్డి, కుమారస్వామి, లక్ష్మిరాజం తదితరులు, అన్ని





గనుల మేనేజర్లు, సంక్షేమ అధికారులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.



## నూతన సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన..

- **పాల్గొన్న వి ఆర్ కె పురం సర్పంచ్..**
- **మాజీ జెడ్పిసి, కాంగ్రెస్ పార్టీ నాయకులు..**

**మార్చ్ 20 డిడి9 వార్త వెంకటాపురం.**

వీఆర్కే పురం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రధాన వీధిలో 10 లక్షల వ్యయంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా మంజూరైనటువంటి సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించిన సర్పంచ్ డి. రమ్య. ఈ కార్యక్రమానికి మాజీ జడ్పిటిసి పాయం రమణ, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బాలసానివేణు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడం సాంబశివరావు, మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, విబిఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దర్రా దామోదర్, ఉప సర్పంచ్ ఫోన్ నెంబర్ రాజేశ్వరి, వార్డ్ మెంబర్ సభకారమాదేవి, సభకు జ్యోతి,దర్రరవి, బద్ది ప్రశాంత్, చెరుకూరి అజయ్, నాయుడు, కళాధర్, ఆంజనేయులు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా మాజీ జడ్పిటిసి పాయం రమణ మాట్లాడుతూ.. నేను జడ్పిటిసి గా ఉన్నప్పుడు వి ఆర్ కె పురం గ్రామస్తులు తమ వీధిలో సిసి రోడ్డు లేదని తన దృష్టికి తీసుకురాగా కొలతలు తీసుకొని సంబంధిత అధికారులకు పంపడం జరిగిందని తెలియజేశారు. వి ఆర్ కె పురం గ్రామపంచాయతీని పార్టీలకు అతీతంగా అందరం కలిసికట్టుగా అభివృద్ధి చేయాలని సర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యులకు తెలియజేశారు. సిసి రోడ్డు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆమె అధికారులను కోరారు.



## ఇఫ్తార్ విందుతో మత సామరస్య సందేశం లింగాల జగదీష్ చందర్ రెడ్డి

**జనగామ మార్చి 20(డిడి 9వార్త )**

రఘునాథపల్లి మండల కేంద్రంలోని మదీనా మసీదులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, జిల్లా నాయకులు గాదె మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని, హిందూ-ముస్లింలు ఐకమత్యంతో కలిసి జీవించాలని పిలుపునిచ్చారు. పవిత్ర రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో ప్రాధాన్యత కలిగినదని తెలిపారు. అదేవిధంగా రఘునాథపల్లి యువకులు మల్కాపురం అన్వేష్ గౌడ్, మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కూడా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమం స్నేహభావ వాతావరణంలో కొనసాగింది.



# అన్నల్లో పెదన్న,,,లచ్చన్న ఆచూకీ ఎక్కడా,,?!!

- **కర్రెగుట్టలు,,, దండకారణ్యం,, చత్తీష్ గడ్ లొజల్లెడపట్టె,,,**
- **40 ఏండ్ల మావొయిస్టు ప్రస్థా న ఉద్యమం,,,**
- **లచ్చన్న ఉద్యమం అడవుల్లోనె ముగిసినట్లోనా,,?**
- **కూపిలాగుతున్న ఎస్ బి ఐ పోలీసులు,,,**
- **లొంగిపోయిన మావొయిస్టు అగ్రనేతలను ప్రశ్నించి ఇంటలిజెన్స్,,,**
- **దేవ్ జి,,ఆశన్నలపైనె పోలీసు ల అనుమానాలు,,?**
- **ఎన్ కౌంటర్ కాలేదు,లొంగిపో లేదు,,మరేమైందు,,**
- **అగ్రనేలను నిధీస్తున్నకుటుంబ సబ్యులు,,,**

**ఏటూరునాగారం క్రైం డిడి9వార్త మార్చి20**

మావొయిస్టు అగ్రనాయకుల్లో ఒకరైన ముప్పిడి లక్ష్మణరావు అలియాస్ లచ్చన్న ఆచూకి గోల్ మాల్ గా మారిందనె అనుమానాలు వ్యక్తమవుతున్నట్లు తెలుస్తుంది అగ్రనేతల్లొ ఓకరిగా దండకారణ్యం ఉత్తరతెలంగాణాకు స్పెషల్ జొనల్ (ఎన్ టి జెడి సి)లొ కార్యదర్శిగా పనిచేస్తున్న లచ్చన్న యుద్దతంత్రంలొ దిట్టగ, పేల్చివేతలొ ఆరితెరిన ఉద్యమం నడిపించడంలొ కొరకరాని కొయ్యగా మారాడు పోలీసులు ఎన్నొ మార్లుగా అంబూష్ వేయగా ఎదురుకాల్పుల నుంచి తృటిలో తప్పించుకున్న చానఖ్యుడు అలాంటి అగ్రనేతను దండకారణ్యంలొ పనిచేస్తున్న అతన్ని పార్టి ఉన్నట్టుండి బదిలిచేసింది ఇదెదండకారణ్యంలొ పనిచేస్తున్న పాపారావు చత్తీష్ గడ్ ప్రభుత్వం ఎదుట 116 మంది మిలట్రీ టీములతొ కలిసి లొంగిపోయిన విషయం విదితమె, ఏమైపోయినట్లు ఆచూకిలేదని పోలీసులు అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు,,

**అడవుల్లొ లేదు,,ఎన్ కౌంటర్ కాలేదు మరెక్కడ,,?**

మావొయుస్టు అగ్రనేతల్లొ ఓకరుగా ఉన్నటువంటి ముప్పిడి లక్ష్మణరావు అలియాస్ లచ్చన్న అడవుల్లొ ఉన్నట్లయితె వీల్లతొ లొంగిపోయెది ఎన్ కౌంటర్ కాలేదని పోలీసులు అంటున్నారు మరెక్కడ ఉన్నట్లు సర్వత్ర చర్చించుకుంటున్నారు మావొయిస్టు అగ్రనేతలొ ఇండియా బ్యూరొ ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి,,లచ్చన్నది ఓకటె జిల్లాకుచెందినవాళ్లని అంటున్నారు ఇతని ఆచూకి కోసం పోలీసులు అన్నీరాష్టాలలొ అడవులను జల్లెడ పట్టారు,,అణువనువు గాలించినట్లు, ఎన్ కౌంటర్లలొ లేదని,,మరెక్డడా అని అతని ఆచూకి లొంగిపోయిన అగ్రనేతలకె తెల్సి ఉంటుందని వీల్లపైనె అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు,



**ఆందోళనలొకుటుంబస బ్యులు,,!!**

మావొయిస్టు అగ్రనేత లచ్చన్న ఆచూకిలేకపోవడంపై కుటుంబసబ్యులు ఆందోళన చెందుతున్నట్లు తెల్సుంది రెండురోజుల కిందట రాష్టడి జి పిని కలసి తనకుమారుడు ఎక్కడ ఉన్నట్లు, ఆచూకిలేదని అన్నారు లొంగిపోయిన వాల్లలొ లేదని,,ఎన్ కౌంటర్లలొ కూడా ఆచూకిదొరక లేదని తెలిస్తె తెలుపుతామని డి జి తి అన్నట్లు టి వి చానల్లు వివిధ దినపత్రికల విలెకర్ల ఎదుటకన్నీరు పెట్టుకున్నారు ఇంటికి పెద్దొడుగా చదువుకున్నామాకొడుకును అన్నలు ఏం చేశారని ప్రశ్నించారు అగ్రనేతల్లొ గొడవలు వచ్చి మాలచ్చన్నను ఎక్కడొ మాయం చేసి ఉంటారని ఆరోపించారు,,మా కుడుకుని మాయం చేసినట్లు అనుమానాలు వస్తున్నాయని మా కడుపుకోత ఉసురు తప్పకుండా తగిలినాశనమై పోతారని శాపనార్థాలు పెట్టసాగారు,





## నూతన వ్యాయామశాల ప్రారంభం...

- **పాల్గొన్న వెంకటాపురం పి.ఎస్.ఐ G.తిరుపతి రెడ్డి..**

**మార్చ్ 20 డిడి9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండల కేంద్రంలో ఎం. జె ఫిట్నెస్ ఆధ్వర్యంలో గ్రామ యువత ఆరోగ్య అభివృద్ధి, శారీరక దృఢత్వాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో ఏర్పాటుచేసిన నూతన వ్యాయామశాలను స్థానిక పిఎస్సై G. తిరుపతి రెడ్డి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించడంతోపాటు అక్కడ ఏర్పాటు చేసిన పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ఈ వేగవంతమైన జీవితంలో యువత ఎక్కువగా మొబైల్ ఫోన్లు, డిజిటల్ పరికరాలకు పరిమితం అవుతున్నారని, దీంతో శారీరక శ్రమ తగ్గిపోతుంది అని ఇలాంటి పరిస్థితుల్లో వ్యాయామశాలలు ఎంతో అవసరమని, ఇది కేవలం శరీర ఆరోగ్యానికి కాకుండా, మానసిక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తాయని అన్నారు. ప్రతిరోజు కొంత సమయం వ్యాయామానికి కేటాయించడం ద్వారా అనేక రకాల వ్యాధులను దూరం చేసుకోవచ్చని, ముఖ్యంగా యువత తప్పనిసరిగా వ్యాయామం చేయడం అలవాటు చేసుకోవాలని ఆయన అన్నారు. ఏజెన్సీ ఏరియాలో ఎంతోమంది యువతకు వ్యాయామం చేయాలని ఉన్న అందుబాటులో వ్యాయామశాల లేకపోవడం వలన ఇన్ని రోజులు ఇబ్బంది పడ్డారని, గ్రామ స్థాయిలో ఇలాంటి వ్యాయామషాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అని ఆయన అన్నారు. వ్యాయామశాల ఏర్పాటుకు కృషిచేసిన నిర్వాహకులను ఎస్ఐ గారు ప్రత్యేకంగా అభినందించారు. గ్రామ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నూతన సిసి క్రికెట్ పిచ్ ను ప్రారంభించిన.. బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు...

- **పాల్గొన్న ఆలుబాక సర్పంచ్, ఉప సర్పంచ్..**
- **స్థానిక క్రీడాభిమానులు, గ్రామ ప్రజలు..**

**మార్చ్ 20 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామపంచాయతీలో క్రీడ మైదానంలో నూతనంగా నిర్మాణం చేసిన సి.సి క్రికెట్ పిచ్ ను బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ స్థాయిలో క్రీడలకు ప్రాధాన్యత పెంచడం ఎంతో అవసరమని, ఇలాంటి సౌకర్యాలు యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తాయని తెలిపారు. సిసి పిచ్ నిర్మాణంతో స్థానిక యువకులకు మెరుగైన ప్రాక్టీస్ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. అలాగే క్రీడల ద్వారా శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, జట్టు భావన పెంపొందుతాయని చెప్పి యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని ఆయన సూచించారు. పిచ్ నిర్మాణం కోసం సహకరించిన అందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలుబాక సర్పంచ్ పూజారి ఆదిలక్ష్మి, ఉప సర్పంచ్ గారా లాలయ్య, స్థానిక నాయకులు నల్లూరి నాని, ముజాఫర్, కాకా గోపాల్, దబ్బకట్ల నాగరాజు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# యువత అన్నిరంగాల్లో రాణించాలి

- **యువ మండల్ వికాస్ అభ్యాన్ ఆధ్వర్యంలో ఆటవస్తుల కిట్ల పంపిణీ ఘనంగా**

**మంగపేట, మార్చి 20డీడీ 9 వార్త**



ములుగు జిల్లా మంగపేట మండలంలోని చుంచుపల్లి గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌లో యువత అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని మంగపేట ఎమ్మార్వో తోట రవీంధర్ పిలుపునిచ్చారు. శుక్రవారం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల స్థాయి వాలీబాల్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే కాకుండా మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. క్రీడల ద్వారా స్నేహభావం పెంపొందడంతో పాటు సమాజంలో ఐక్యత బలపడుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో "యువ భారత్ వరంగల్ కేంద్రం" ద్వారా ప్రోగ్రాం కోఆర్డినేటర్ కళ్ళెబోయిన కిరణ్ అధ్యక్షతన వాగొడుగూడెం, చుంచుపల్లి, లక్ష్మీనర్సపురం, రమణక్కపేట, తిమ్మంపేట గొల్లగూడెం, కోడిశెల, లక్ష్మీపురం, జానంపేట గ్రామాలకు చెందిన క్రీడాకారులకు ఆటవస్తుల కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన యువతకు పలు సూచనలు చేశారు. సమాజంలో మార్పు రావాలంటే యువత ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలని, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల నుంచి లభించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే స్వచ్ఛంద కార్యక్రమాలలో పాల్గొని సమాజ సేవలో ముందుండాలని కోరారు. డ్రగ్స్ వంటి వ్యసనాలపై అవగాహన కలిగి ఉండాలని, అవి ఆరోగ్యానికి హానికరమని తెలియజేస్తూ యువత వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వనవాసి కళ్యాణ పరిషత్ జిల్లా సంఘటన కార్యదర్శి నూనె రాజు, ఊసం కృష్ణవేణి, పూణేం కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తా

- **జనగాం రవీందర్ (మాజీ ఎంపీటీసీ)**

**డి డి 9 వార్త, ములుగు :**



దేవాలయ అభివృద్ధి కోసం నేను ఎలాంటి స్వార్థం లేకుండా నిస్వార్థంగా పనిచేసే దేవాలయాలలో అభివృద్ధికి నా వంతు శక్తివంతన లేకుండా గ్రామస్తుల సహాయ సహకారాలతో ముందుకు వెళ్తానని నల్లగుంట మాజీ ఎంపీటీసీ జనగం రవీందర్ తెలిపారు.

## 50 మంది పిల్లలకు దుప్పట్లు పంపిణీ

**డి డి 9 వార్త, ములుగు :**

50 మంది పిల్లలకు, పెద్దవాళ్లకు రగ్గులు దుప్పట్లు, మహిళలకు చీరలు టవల్స్ పంపిణీ, గ్రేస్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దేవరాజ్ ఏకాంబరం, డిస్టిక్ కోఆర్డినేటర్ ఎం సత్యనారాయణ, బూరుపేట గ్రామ సర్పంచ్ సేదమల్లక్క సారంగం, నాయకులు భీమావు, స్వచ్ఛంద సంస్థ లో పాల్గొన్నవారు చిర్ర గణేష్ లెక్చరర్, చిర్ర సురేష్, రత్నం సురేందర్, కేతిరి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## రైతులపై చిత్తశుద్ధి ఉంటే మొక్కజొన్న వెంటనే కొనుగోలు చేయాలి

- **మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**
- **కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి**
- **రైతులపై శ్రద్ధ చూపాలి**

**పాలకుర్తి మార్చి 20(డిడి 9 వార్త)**



మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ మొక్కజొన్నకు మద్దతు ధర తో కొనుగోలు ప్రారంభించాలి లేనిపక్షంలో నిరసన కార్యక్రమాలు చేపడతాం అని ప్రభుత్వాన్ని హెచ్చరించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఏనుమాముల మార్కెట్ లో వెంటనే మక్కల కొనుగోలు ప్రారంభించాలి తెలంగాణలో 8 లక్షల ఎకరాల్లో రైతులు మొక్కజొన్న పంటను సాగు చేశారు పంట మార్కెట్‌కు వచ్చి 15 రోజులవుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకు కొనుగోలు కేంద్రాలు తెరవలేదు గతంలో కెసిఆర్ గారు ముందు చూపుతో రైతులకోసం ఏ ఇబ్బంది లేకుండా నీళ్లు, రైతుబంధు, కొనుగోళ్ళ సెంటర్లు ఏర్పాటు చేస్తే ఈ ప్రభుత్వం రైతుల పాలిట శాపం లా తయారైంది ఇప్పటికైనా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రలేచి అన్ని గ్రామాల్లో మక్కల కొనుగోలు సెంటర్లు ప్రారంభించాలి రూ. 2400 మద్దతు ధర ఉన్న మొక్కజొన్నను ప్రయివేట్ వ్యక్తులకు రూ. 16001700కే రైతులు అమ్ముకుంటున్నరు వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి మొక్కజొన్నను ప్రభుత్వం మద్దతు ధరకు కొని రైతులను ఆదుకోవాలి లేని పక్షంలో రైతులకు మద్దతుగా నిరసన, ధర్నా కార్యక్రమాలు చేపడతాం దీనికి ఈ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుంది అని హెచ్చరించారు

## సోలార్ ఎల్ఈడి లైట్ల ఏర్పాటు

- **యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్‌కు, సర్పంచ్ కృతజ్ఞతలు**

**గోవిందరావుపేట, మార్చి 20( డి డి 9 వార్త)**

మండలంలోని గాంధీనగర్ గ్రామ పంచాయతీలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ఎన్జీవో సహకారంతో గ్రామంలో 15 ఎల్ఈడి సోలార్ వీధి దీపాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బానోత్ నిర్మల వెంకన్న మాట్లాడుతూ, గ్రామ వీధుల్లో వెలుగులు నింపేలా సోలార్ ప్యానెల్‌లతో కూడిన లైట్లు ఏర్పాటు చేయడం ఎంతో ప్రయోజనకరమని తెలిపారు. విద్యుత్‌పై ఆధారపడకుండా వీధి దీపాలు వెలగడం గ్రామ ప్రజలకు భద్రతతో పాటు సౌకర్యాన్ని కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన రాష్ట్ర మంత్రి సీతక్క, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్‌లకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించిన యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ బ్రాంచ్ మేనేజర్ కందూరి రాములుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ములుగు కోఆర్డినేటర్ ల్యాగల రాజు, ఉపసర్పంచ్ వల్లపు మహేష్, కార్యదర్శి భారతి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిలో గాయపడిన పద్దం వెంకటేష్ ని పరామర్శించి ధైర్యం చెప్పిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా

**అశ్వరావుపేట:మార్చి20(డిడి9 వార్త)**

అశ్వారావు పేట (నియోజకవర్గం ),చంద్రుగొండ(మండలం), బెండాలపాడు(గ్రామం)లో అధికార మదంతో కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిలో గాయపడి కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పద్దం వెంకటేష్ ని *అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు * ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోని పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అనంతరం DSP ఎల్ .ఆదినారాయణ ని కలిసి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రశాంతంగా ప్రజలు ఉన్నారని.ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గాన్ని కాంగ్రెస్ పార్టీ బ్రస్టు పట్టిస్తోందని.అధికారం మదంతో అరాచకాలు చేస్తున్నారని అడ్డొచ్చిన వారిపై విచక్షణా రహితంగా దాడులకు పాల్పడుతూ ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తున్నారని.గత ఏడాది ఇదే వ్యక్తి బిఆర్ఎస్ నాయకులపై దాడికి పాల్పడ్డాడని ఆ వ్యక్తినే స్థానిక ఎమ్మెల్యే ప్రోత్సహిస్తున్నాడని.ఆ అండ చూసుకొనే నేడు మళ్ళీ దాడికి పాల్పడ్డాడని.ప్రజలు అన్ని గమనిస్తున్నారని. కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని. నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న ప్రతి విషయాన్ని గమనిస్తున్నామని 2సం.లో బిఆర్ఎస్ అధికారంలోకీ రావడం ఖాయమని వడ్డీతోసహా తిరిగి చెల్లించితీరుతామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో తుంగారం సర్పంచ్ ప్రవీణ్ ప్రకాశ్,మాజీ సర్పంచ్ పూసం వెంకటేశ్వర్లు,పండ్ల అంజన్ రావు,భూపతి రమేష్,మేడా మోహన్ రావు,నల్లమోతు వెంకట నారాయణ,బెండలపాడు ఉప సర్పంచ్ బానోత్ బాలు,గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల జానకి రాములు,సత్తినాగేశ్వరావు ,బానోతు రాజ్ కుమార్ ఉన్నారు.



## కాంగ్రెస్ బడ్జెట్ రైతు పక్షపాతి బడ్జెట్

- **ఆత్మా కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు**

**బోనకల్,మార్చి20,(డీడీ9 వార్త):**



శాసనసభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ రాయన్నపేట సర్పంచ్ కర్నాటి రామా కోటేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు,కాంగ్రెస్ ప్రభుత్వ బడ్జెట్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థ పునర్జీవనానికి పునాది వేసిందన్నారు,రాష్ట్రాన్ని పునర్నిర్మించుకోవడంపై దృష్టి పెట్టారని అందుకే డాంబికాలకు పోకుండా వాస్తవిక దృక్పథంతో బడ్జెట్ ను రూపొందించారని పేర్కొన్నారు.. ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయ శాఖ కు 23,179 కోట్ల రూపాయలు, విద్యుత్ శాఖ కు 21,285 కోట్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు రు 7,430 కోట్లు, రాజీవ్ విద్య వికాస్ నికి రు 6000 వేల కోట్లు, వైద్య ఆరోగ్య శాఖ కు 13,674 కోట్లు ఎస్సీ, ఎస్టీ బీసీల సంక్షేమానికి పెద్ద ఏత్తున నిధులు కేటాయించిన ప్రభుత్వం,6 గ్యారంటీల అమలుకు పద్దులో అధిక మొత్తం కేటాయించారన్నారు, అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా రూపదిద్దుతుందని తెలిపారు,అందుకే విద్య వైద్యం వ్యవసాయ సాగునీటి రంగాల అభ్యున్నతి సంక్షేమ అభివృద్ధిని సహకారం చేసే దిశగా సీఎం రేవంత్ రెడి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వడివడిగా అడుగులు ముందుకు వేస్తుందని రామ కోటేశ్వరరావు అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధికార ప్రతినిధిగా: చిక్కుల వెంకటేష్

**గోవిందరావుపేట,మార్చి 20(డిడి9వార్త):**

మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్‌లో కీలక నియామకం జరిగింది. గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన చిక్కుల వెంకటేష్ ని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధికార ప్రతినిధిగా నియమిస్తూ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం ములుగు జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి వెంకటేష్ కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల రాధ సుదర్శన్, ములుగు కౌన్సిలర్ గుంటోజు పావని నిరంజన్ చారి, మాజీ ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి అనిల్ యాదవ్, గ్రామ అధ్యక్షులు వేల్పుగొండ ప్రకాష్, యూత్ కాంగ్రెస్ నాయకులు తాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యం!!

- స్వయం ఉపాధితోనే మహిళల ఆర్థికాభివృద్ధి
- మహిళా సాధికారతకు బాటలు వేస్తున్న ఎన్టీపీసీ
- డి.ఎం.ఎస్. అధ్యక్షురాలు రాఖీ సమంత

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 20 (డిడి9 వార్తా):**

స్థానిక మహిళల స్వయం ఉపాధిని ప్రోత్సహించే లక్ష్యంతో నిర్వహించిన టైలరింగ్ శిక్షణా కార్యక్రమ ముగింపు వేడుకలు ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ భవనం2లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి డి.ఎం.ఎస్. అధ్యక్షురాలు రాఖీ సమంత ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఇలాంటి నైపుణ్యాభివృద్ధి శిక్షణలు ఎంతో అవసరమని, ఇక్కడ నేర్చుకున్న మెళకువలు వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తాయని ఆకాంక్షించారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు తమ నైపుణ్యాలను సమర్థవంతంగా ఉపయోగించి స్వయం సమృద్ధిని సాధించాలని, తద్వారా సమాజంలో గౌరవప్రదమైన స్థానాన్ని పొందాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన అభ్యర్థులతో పాటు డి.ఎం.ఎస్. సీనియర్ సభ్యులు, హెచ్.ఆర్‌సి.ఎస్.ఆర్ బృందం ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళల సాధికారతకు ఇటువంటి శిక్షణా తరగతులు వెన్నెముకగా నిలుస్తాయని నిర్వాహకులు స్పష్టం చేశారు. శిక్షణ పొందిన వారు తమ అనుభవాలను పంచుకుంటూ, ఈ అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. చివరగా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్ల పంపిణీ చేయడంతో ఈ వేడుక ముగిసింది.







## పేదల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం చిన్నచూపు..



- బడ్జెట్ లో వైద్య, ఆరోగ్య శాఖకు కేవలం 13,679 కోట్లు మాత్రమే కేటాయించడం అన్యాయం..
- సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్.మధుసూదన్ రెడ్డి.

**మణుగూరు. మార్చి 20 (డి డి 9వార్త)**

పేదల ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని,రాష్ట్ర బడ్జెట్ లోవైద్య, ఆరోగ్యశాఖకు కేవలం 13,679 కోట్లు మాత్రమే కేటాయించడం అన్యాయం అని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. బడ్జెట్ లో వైద్య, ఆరోగ్యశాఖకు నిధుల కేటాయింపు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకపక్క రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరల వలన పేదలు తమ జీవనాన్ని కొనసాగించడమే కష్టం అవుతున్న ప్రస్తుత పరిస్థితులలో వారు అనారోగ్యాల పాలు అయితే మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా పరిస్థితి తయారవుతుందన్నారు. ప్రైవేట్ వైద్యం పేదలకు అందని ద్రాక్షలా తయారై, ప్రభుత్వ ఆసుపత్రులే వారికి ఆసరగా నిలుస్తున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితులలో ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి, పేదల ఆరోగ్యాలను కాపాడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్ర బడ్జెట్లో వైద్య ,ఆరోగ్యశాఖకు నిధుల కేటాయింపు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మత్తు పదార్థాల నిర్మూలనకు నార్కోటిక్ స్నైపర్ డాగ్‌తో విస్తృత తనిఖీలు

- పస్రా ఎస్సై, తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

**గోవిందరావుపేట, మార్చ్20 (డి డి 9 వార్త) :**

మత్తు పదార్థాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యల భాగంగా ములుగు జిల్లాలో పోలీసులు విస్తృత స్థాయి తనిఖీలు చేపట్టారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాలు, డీఎస్పీ కిషోర్ కుమార్ సూచనల మేరకు, సీఐ దయాకర్ పర్యవేక్షణలో పస్రా ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో శుక్రవారం, పస్రా కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నార్కోటిక్ స్నైపర్ డాగ్ స్క్వాడ్ సహాయంతో పోలీసులు కిరాణా దుకాణాలు, మెడికల్ షాపులు మరియు ఇతర వ్యాపార స్థలాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రతి దుకాణాన్ని ప్రత్యేకంగా పరిశీలిస్తూ అక్రమ మత్తు పదార్థాల నిల్వలు లేదా విక్రయాలపై దృష్టిసారించారు. ఈ సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ, మత్తు పదార్థాల విక్రయం మరియు వినియోగాన్ని పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. నార్కోటిక్ డాగ్ సహాయంతో అనుమానాస్పద ప్రాంతాలను గుర్తించి లోతైన తనిఖీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. తనిఖీల సమయంలో ఎలాంటి అనుమానాస్పద పదార్థాలు, చట్ట విరుద్ధ కార్యకలాపాలు ఉన్నాయా అన్న దానిపై పోలీసులు ప్రత్యేకంగా గమనించారు. అక్రమ కార్యకలాపాలు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా ప్రజలు, వ్యాపారులు చట్టాలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని, ఎలాంటి అనుమానాస్పద విషయాలు గమనించినా వెంటనే సమాచారం అందించాలని అధికారులు కోరారు.



## నవోదయ ప్రవేశ పరీక్షల్లో సెయింట్ మేరీస్ హై స్కూల్ విద్యార్థుల సత్తా

**గోవిందరావుపేట, మార్చి 20 (డి డి 9వార్త)**

పసర గ్రామంలోని సెయింట్ మేరీస్ హై స్కూల్ విద్యార్థులు నవోదయ ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ చాటారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో నిర్వహించిన ఈ పరీక్షల్లో పాఠశాల విద్యార్థులు అగ్రస్థానాల్లో నిలిచి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారు. ఈ పరీక్షల్లో సిహెచ్ రిత్విక్ 12వ ర్యాంకు, సహస్ర 91వ ర్యాంకు, శ్రేష్ఠ 61వ ర్యాంకు సాధించి నవోదయలో ప్రవేశానికి ఎంపికయ్యారు. విద్యార్థుల ఈ విజయంపై పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శనం, తల్లిదండ్రుల సహకారమే ఈ విజయానికి కారణమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.






## నారాయణపురం రాయన్నపేట రోడ్డు పనులను ప్రారంభం

- పనులు ప్రారంభించిన ఆత్మా కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు

**బోనకల్,మార్చి20,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని రాయన్నపేట గ్రామంలో నారాయణపురం రాయన్నపేట రైతులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న బీటీ రోడ్డును భట్టి విక్రమార్క ఇటీవలే శంకుస్థాపన చేసిన విషయం తెల్సిందే,తాజాగా ఈ రోడ్డు పనులను శుక్రవారం మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్,రాయన్నపేట సర్పంచ్ కర్నాటి రామకోటేశ్వరరావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో రాయన్నపేట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పరుచూరి సునీల్ బాబు,రాయన్నపేట గ్రామ ఉపసర్పంచ్ యంగల వెంకటేశ్వర్లు ,వార్డు సభ్యులు గుమ్మిడి నాగేశ్వరరావు,తోటపల్లి జ్యోతి,మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మారుపల్లి ప్రేమ్ కుమార్, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు చావా నాగేశ్వరరావు,మాజీ ఉపసర్పంచ్ కొంగర పూర్ణచంద్, మండల టిడిపి సీనియర్ నాయకులు పారా వెంకటేశ్వరావుసీనియర్ కాంగ్రెస్ నాయకులు కొంగర రామారావు,పరుచూరి కోటేశ్వరరావు,రైతు సోదరులు తేలప్రోలు జానకి రామయ్య, బొమ్మినేని శ్రీనివాసరావు, వల్లబోయిన కొండలరావు,పిట్టల కృష్ణ,గొట్టం వెంకటేశ్వర్లు,మరీదు ప్రభాకర్,రాయన్నపేట నారాయణపురం బీటీ రోడ్డుకు చెందిన రైతు సోదరులు పాల్గొన్నారు.

## హైందవ శక్తి తెలుగు క్యాలెండర్ ను ఆవిష్కరించిన డీఎస్పీ రవీందర్ రెడ్డి..

**మణుగూరు. మార్చి 20(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు పట్టణం లోని మణుగూరు సబ్ డివిజనల్ పోలీసు అధికారి కార్యాలయంలో శ్రీ పరాభవ నామ సంవత్సరం చైత్రమాసం నుండి ప్రారంభమైన తెలుగు నామ సంవత్సర హైందవ శక్తి క్యాలెండర్ ను మణుగూరు సబ్ డివిజనల్ పోలీసు అధికారి రవీందర్ రెడ్డి, సమితి సింగారం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ లు ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం సిఐ నాగబాబుకు క్యాలెండర్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో రెణ్ణం శ్రీకాంత్, దేవర్ల దేవేందర్, బొజ్జ త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఇబ్రహీంపూర్ నాయకుడు

**జనగామ మార్చి 20(డిడి 9వార్త )**

కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ ని ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన బీజేపీ కాంటెస్టెడ్ సర్పంచ్ దొరగోల్ల రవి కరీంనగర్ బండి సంజయ్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలోని అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు ఎదురవుతున్న సమస్యలు, పార్టీ బలోపేతం వంటి అంశాలపై వారు చర్చించినట్లు సమాచారం. బండి సంజయ్ గ్రామ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారని సమాచారం.ఇ కార్యక్రమంలో గాజులపాటి రామోజీ మోర్తాల రాజు తదితరులు పాల్గొన్నారు



# అక్షర సేద్యానికి భారీ నిధులు!!

- **రంగానికి రూ. 26,674 కోట్లు**
- **చదువుల తల్లికి బంగారు హారం**
- **తెలంగాణ బడ్జెట్‌లో విద్యకే అగ్రపీఠం**
- **అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రభుత్వ విద్యకు కొత్త రూపు**
- **ఇంటర్ విద్యార్థులకు భోజనం.. బడి పిల్లలకు బ్రేక్‌ఫాస్ట్**




| పథకం / విభాగం | కేటాయించిన నిధులు (కోట్లలో) |
|---|---|
| విద్యాశాఖ మొత్తం బడ్జెట్ | రూ. 26,674 |
| రాజీవ్ యువ వికాసం (నైపుణ్యాభివృద్ధి) | రూ. 6,000 |
| ఉన్నత విద్య (Higher Education) | రూ. 5,443 |
| యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ | రూ. 5,000 |
| స్కాలర్‌షిప్‌లు (Scholarships) | రూ. 4,343 |
| విద్యార్థుల డైట్ ఛార్జీలు | రూ. 2,170 |
| ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధి | రూ. 1,000 |

**పెద్దపల్లి బ్యూరో మార్చి 20 (డీడీ9 వార్తా):**

తెలంగాణ ప్రభుత్వం 202627 వార్షిక బడ్జెట్‌లో విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చింది. మౌలిక సదుపాయాల కల్పనతో పాటు విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క భారీ కేటాయింపులు చేశారు. విద్యారంగం బడ్జెట్ కేటాయింపులు 202627 రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది విద్యాశాఖకు మొత్తంగా రూ. 26,674 కోట్లు కేటాయించింది. ఇది గత బడ్జెట్‌తో పోలిస్తే గణనీయమైన పెరుగుదల.

కీలక ప్రకటనలు & నూతన పథకాలు

1. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఇప్పటివరకు కేవలం పాఠశాల విద్యార్థులకే పరిమితమైన మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వం ఈ ఏడాది నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా విస్తరించింది. దీని కోసం రూ. 100 కోట్లు కేటాయించారు.

2. నూతన బ్రేక్‌ఫాస్ట్ పథకం 202627 విద్యా సంవత్సరం నుండి ప్రీప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు నూతన బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించనున్నారు. మెనూ: వారానికి మూడు రోజులు పాలు, మరో మూడు రోజులు రాగిజావ అందిస్తారు. దీని కోసం బడ్జెట్‌లో రూ. 800 కోట్లు కేటాయించారు.

3. యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ ప్రభుత్వ పాఠశాలలను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ ప్రాజెక్టును చేపట్టింది. ప్రతి నియోజకవర్గంలో అధునాతన వసతులతో కూడిన పాఠశాలల నిర్మాణం కోసం రూ. 5,000 కోట్లు కేటాయించారు.

4.ఉపాధివైపు అడుగులు (ఏటిసిశిక్షణ) రాష్ట్రంలోని 118 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లలో శిక్షణ పొందుతున్న ట్రైనీలకు నెలకు రూ. 2,000 స్కాలర్‌షిప్ అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సాంకేతిక విద్యను ప్రోత్సహించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెంచడమే దీని లక్ష్యం.

యూనివర్సిటీల బలోపేతం చారిత్రక ఉస్మానియా యూనివర్సిటీ మౌలిక సదుపాయాల మెరుగుదల మరియు పరిశోధనల కోసం రూ. 1,000 కోట్లు కేటాయించడం విశేషం. అలాగే మహిళా సాధికారతలో భాగంగా వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయానికి రూ. 400 కోట్లు కేటాయించారు. కేవలం అక్షరాస్యత పెంచడమే కాకుండా, విద్యార్థుల ఆరోగ్యం (బ్రేక్‌ఫాస్ట్, డైట్ ఛార్జీలు) మరియు ఉపాధి నైపుణ్యాల (రాజీవ్ యువ వికాసం)పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు ఈ బడ్జెట్ ద్వారా స్పష్టమవుతోంది. ఇంతటి భారీ స్థాయిలో విద్యారంగానికి బడ్జెట్ కేటాయించడం పట్ల వివిధ వర్గాల్లో హర్షం వ్యక్తం అవుతున్నది.

## జిల్లా కాంగ్రెస్ కమిటీ లో ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా గత్తం బాలరాజు

- **విధేయతకు, సీనియారిటీకి పెద్ద పీట వేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**
- **హర్షం వ్యక్తం చేసిన స్థానిక నాయకులు కార్యకర్తలు**



**బోనకల్,మార్చి20,(డీడీ9 వార్త):**

కాంగ్రెస్ అధిష్ఠానం సూచనల మేరకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీని టిపిసిసి ప్రకటించడం జరిగింది,టిపిసిసి నూతనంగా గురువారం ప్రకటించిన జిల్లా కమిటీలో బోనకల్ మండలం చిన్నబీరవల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గత్తం బాలరాజు జిల్లా కాంగ్రెస్ కమిటీ లో ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నికయ్యారు,తనని డిసిసి కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి సహకరించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణకి,మండల అధ్యక్షులు గాలి దుర్గారావుకి,పిసిసి మెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్ కి చిన్నబీరవల్లిగ్రామ కాంగ్రెస్ కమిటీ తరపున బాలరాజు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తనని నమ్మి అప్పగించిన బాధ్యతను గ్రామ స్థాయిలోకాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని బాలరాజు తెలియజేశారు. పార్టీలో అంకిత భావంతో పనిచేస్తే పదవులు వాటంతట అవే వస్తాయని,పార్టీ కోసం కష్ట పడ్డవారిని పార్టీ తగిన గుర్తింపును ఇస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. డీసీసీఎగ్జిక్యూటివ్‌మెంబర్‌గాఎన్నికైన బాలరాజుకి పలువురు నాయకులు శుభాకాంక్షలుతెలిపారు.

## సాదిక్ పాషా కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



**మంగపేట, మార్చి20డీడీ9 వార్త**

గోవిందరావుపేట మండలం పస్రా గ్రామానికి చెందిన అజీజ్ పాషా సోదరుడు సాదిక్ పాషా ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో, వారి కుటుంబాన్ని ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, "సాదిక్ పాషా మరణం కుటుంబానికి తీరనిలోటు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను" అన్నారు. కుటుంబానికి ధైర్యం చెప్పి, భవిష్యత్తులో ఏ అవసరం వచ్చినా బిఆర్ఎస్ పార్టీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తాటి కృష్ణ, గోవిందరావుపేట మండల అధ్యక్షుడు నరసింహ నాయక్, సీనియర్ నాయకులు సూడి శ్రీనివాస్ రెడ్డి, తాడ్వాయి సర్పంచ్ కోట్టేం ప్రవాళిక, గున్ను వెలిశాల స్వరూప, ప్రవీణ్ కుమార్, లకావత్ చందులాల్, లావుడియా రామచందర్, తాటికొండ శ్రీనివాసచారి, చిట్టి మల్ల సమ్మయ్య, సిద్ధంశెట్టి లక్ష్మణరావు, యలవర్తి శ్రీనివాసరావు, గంజి ఏలేందర్, మడికొండ రమేష్, మోహన్ రాథోడ్, చుంచు యాకూబ్, పి నాగేష్, ధారావత్ పున్నం చందర్, యుగేంద్రాచారి, ఏలకుల ధనంజయ తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**జనగామ మార్చి 20 (డిడి 9వార్త )బ్యూరో**

ఈద్‌ఉల్‌ఫితర్ (రంజాన్) పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం ఆత్మ శుద్ధి, ఉపవాస దీక్షల ద్వారా ప్రేమ, దయ,సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే పవిత్ర కాలమని అన్నారు. తెలంగాణ గంగాజమునా తెహజీబ్‌కు ప్రతీకగా నిలుస్తోందని, మత సామరస్యాన్ని కాపాడడంలో రాష్ట్రం దేశానికి ఆదర్శమని పేర్కొన్నారు. అల్లా దీవెనలతో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.



## మాదిగ దండోరా నిరాహార దీక్షకు యువతను కదిలించాలి

**జనగామ జిల్లా, మార్చి 20(డిడి 9వార్త ) బ్యూరో**

MRPS తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆదేశాల మేరకు మాదిగ దండోరా కార్యక్రమంలో భాగంగా మార్చి 30న నిర్వహించనున్న నిరాహార దీక్షను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల మండలం చిన్నమడూర్ గ్రామంలో కరపత్రం విడుదల కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షుడు మహంకాళి విష్ణు మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి MRPS రాష్ట్ర అధికార ప్రతినిధి నీరటి ప్రభాకర్ మాదిగ, జనగామ జిల్లా అధ్యక్షుడు మేడ స్వామి మాదిగ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి గౌ. రేవంత్ రెడ్డి దళితులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరాపార్క్‌లో నిర్వహించనున్న నిరాహార దీక్షకు మాదిగ యువత పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.



## స్థానిక షైన్ హై స్కూల్ లో ముందస్తు రంజాన్ వేడుక...

**బోనకల్,మార్చి20,(డీడీ9 వార్త):**

స్థానిక షైన్ హై స్కూల్ లో శుక్రవారం ముందస్తు రంజాన్ వేడుకలు చాలా ఘనంగా జరిగాయి...విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం సేమ్యాని పంపిణి చేసారు,ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సర్ పాషా మాట్లాడుతూ ముస్లిం సోదరులు ఎంతో నిష్టతో 30 రోజులు ఉపవాసాలు ఉండి పండుగను జరుపుకుంటారు అని రంజాన్ చాలా విశిష్టం అయినదని అన్నారు, విద్యార్థులకు రంజాన్ పండుగ గొప్పదనాన్ని వివరించారు.తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు,భోదనేతర సిబ్బందికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు... ఈ కార్యక్రమం లో కరెస్పాండంట్ అన్సర్ పాషా, డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ శ్వేత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు...





## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ డా. కడియం కావ్య

**జనగామ మార్చి20 (డిడి 9వార్త ) బ్యూరో**

పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం ఆత్మశుద్ధి, నియమ నిష్ఠలు, దాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఉపవాసాలు సమానత్వం, సోదరభావం పెంపొందించడంలో కీలకమని తెలిపారు. ఈ పర్వదినం అందరి జీవితాల్లో ఆనందం, శాంతి నింపాలని ఆకాంక్షించారు.



## వెంకటాపురం పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ..

- **గ్రామ సభకు అధికారుల గైర్హాజరు..**
- **శాఖల నిర్లక్ష్యంపై మండిపడ్డ గ్రామస్తులు..**

**మార్చి 20 డిడి 9 వార్త వెంకటాపు-రం.**

వెంకటాపురం మేజర్ గ్రామపంచాయతీ గ్రామ సభకు వివిధ శాఖల అధికారులు గైర్హాజరు కావడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. సర్పంచ్ తాటి సరస్వతి అధ్యక్షతన జరిగిన ఈ గ్రామ సభలో ఉప సర్పంచ్ షరీఫుద్దీన్, వార్డు సభ్యులు హాజరయ్యారు. పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రగతి నివేదికను వివరించారు. విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ హనుమదాసు మాట్లాడుతూ విద్యుత్తు లేని గిరిజన కుటుంబాలకు కేంద్ర పథకం ద్వారా ఉచితం మీటర్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ప్రధాన రహదారిపై ఉన్న పాత మర్రి చెట్లు ప్రమాదకరంగా మారాయని, వాటిని తొలగించాలని ప్రజలు డిమాండ్ చేశారు. ఐసిడి ఎస్ సూపర్వైజర్ చంద్రకళ అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్, తాగునీటి సౌకర్యాలు కల్పించాలని కోరగా, మర్రిగూడెం అంగన్వాడి భవనం పాడైపోయిందని కొత్త భవనం నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. హాజరుకాని శాఖలపై మండల అధికారికి సమర్పిస్తామని కార్యదర్శి తెలిపారు. పంచాయతీ ఆదాయాన్ని పెంచేందుకు ఇంటి ,వ్యాపార పన్నులను సకాలంలో చెల్లించాలని గ్రామ సభ తీర్మానించింది.





# భద్రాద్రి 'గోదావరి' లో విషాదం

- **గోదావరిలో గల్లంతయిన 5 గురు ఇంజనీరింగ్ విద్యార్థులు**
- **ముగ్గురు ఇంజినీరింగ్ విద్యార్థులు మృతి.. మరో ఇద్దరి కోసం గాలింపు**
- **మృతుల్లో భద్రాద్రి వాసి చారుగుండ్ల శ్రీకర్**
- **సెల్ఫీ సరదా.. ఐదుగురి ప్రాణాల మీదకు..**
- **శ్రీరాముడిని దర్శించుకున్న కొద్దిసేపటికే ప్రమాదం**
- **ఉగాది వేళ ఇళ్లల్లో తీరని శోకం**




**భద్రాచలం (ఎటపాక), మార్చి 20 డిడి9 వార్త:**

వారంతా రేపటి పౌరులు.. ఉన్నత చదువులు చదువుతూ తల్లిదండ్రుల కలలను నిజం చేయాల్సిన యువకులు. ఉగాది సెలవులను సరదాగా గడుపుదామని భద్రాద్రి రామయ్య చెంతకు వస్తే.. మృత్యువు గోదావరి రూపంలో కబళించింది. నదిలో స్నానానికి దిగి ఐదుగురు విద్యార్థులు గల్లంతు కాగా.. ముగ్గురు విగతజీవులుగా తేలారు. మరో ఇద్దరి ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ హృదయవిదారక ఘటన భద్రాచలం శివారు ఎటపాక మండలం పురుషోత్తపట్నం సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది.

స్నేహితుల కలయికే మృత్యుపాశమై.. పోలీసులు మరియు బాధితుల కథనం ప్రకారం.. అమరావతిలోని ఎస్.ఆర్.ఎం.టి (SRMT) ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సతీష్, నవదీప్, తేజజ్ఞ, దీపక్, హర్షవర్ధన్‌లు ఉగాది సెలవుల సందర్భంగా తమ స్నేహితులైన శ్రీకర్, అభిరామ్‌లను కలిసేందుకు భద్రాచలం వచ్చారు. స్నేహితులందరూ కలిసి శుక్రవారం ఉదయం భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. అనంతరం సరదాగా గడిపేందుకు ఎటపాక మండలం కొల్లిగూడెం ఇసుక ర్యాంపు సమీపంలోని గోదావరి తీరానికి వెళ్లారు.



**ఫొటోల ముచ్చట.. ప్రాణాల మీదకు!**

నది తీరంలో స్నానాలు చేస్తూ, మొబైల్ ఫోన్లలో సెల్ఫీలు మరియు ఫొటోలు తీసుకుంటుండగా ఒక్కసారిగా ప్రమాదం ముంచుకొచ్చింది. నీటి ఉధృతిని గమనించని ఏడుగురు యువకులు అకస్మాత్తుగా ప్రవాహంలో కొట్టుకుపోయారు. వీరిలో దీపక్, గడ్డం హర్షవర్ధన్‌లు చాకచక్యంగా ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకోగా.. మిగిలిన ఐదుగురు నది లోతు ఎక్కువగా ఉండటంతో నీట మునిగారు.

**ముగ్గురి మృతదేహాలు లభ్యం..**

సమాచారం అందుకున్న ఎటపాక పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని గజఈతగాళ్లతో గాలింపు చేపట్టారు. ఈ గాలింపులో నవదీప్ (ఉయ్యూరు), అభిరామ్ (విజయనగరం), చారుగుండ్ల శ్రీకర్ (భద్రాచలం) మృతదేహాలు లభ్యమయ్యాయి. మదనపల్లికి చెందిన సతీష్, ఉయ్యూరుకు చెందిన తేజజ్ఞ ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.





శోకసంద్రంలో కుటుంబాలు.. ముఖ్యంగా స్థానిక భద్రాచలం పట్టణానికి చెందిన చారుగుండ్ల శ్రీకర్ మృతితో పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తమ పిల్లలు విగత జీవులుగా పడి ఉండటం చూసి తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. ఉన్నత చదువుల కోసం వెళ్లిన బిడ్డలు పండుగ పూట తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో ఆయా కుటుంబాల్లో తీరని శోకం మిగిలింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎకో పార్క్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని మంత్రి కొండా సురేఖను కలిసిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ..

- **అశ్వారావుపేట అభివృద్ధికి మరో కీలక అడుగు...**

**అశ్వారావుపేట:మార్చి 20(డిడి9 వార్త)**

హైదరాబాద్‌లోని సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర పర్యావరణ పరిరక్షణ, అటవీ అభివృద్ధి మరియు సాంకేతిక శాఖల మంత్రివర్యులు కొండా సురేఖ గారిని అశ్వారావుపేట నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆమె చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలపై చర్చించారు. ఇటీవల నూతన మున్సిపాలిటీగా రూపుదిద్దుకుంటున్న అశ్వారావుపేట పట్టణంలో ప్రజలకు ప్రకృతి మధ్య విశ్రాంతి కల్పించేలా, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడేలా ఒక ఆధునిక ఎకో పార్క్ నిర్మాణం అత్యవసరమని ఎమ్మెల్యే వివరించారు. పట్టణీకరణ వేగంగా జరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు పచ్చని వాతావరణం అందించేందుకు ఇటువంటి పార్కులు కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ ఎకో పార్క్ ద్వారా యువతకు, వృద్ధులకు, పిల్లలకు ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు అవుతుందని, ఉదయాన్నే వాకింగ్, యోగా, వ్యాయామం చేయడానికి అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా పర్యాటకులను ఆకర్షించే విధంగా పార్క్‌ను అభివృద్ధి చేస్తే స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా ఊతం లభిస్తుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎకో పార్క్‌లో భాగంగా విస్తృతంగా పచ్చదనం పెంపుదల, ఔషధ మొక్కల తోటలు, పిల్లల కోసం ప్రత్యేక ఆట స్థలాలు, వాకింగ్ ట్రాక్‌లు, సైక్లింగ్ ట్రాక్‌లు, జలాశయాలు, పక్షుల సంరక్షణకు అనుకూలమైన ప్రదేశాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ప్రతిపాదించారు. అలాగే విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన పెంచేలా ప్రత్యేక విద్యా విభాగం ఏర్పాటు చేయాలనేది కూడా ఆయన విజన్‌గా వివరించారు. ఈ ప్రాజెక్ట్ అమలుకు అవసరమైన స్థలాన్ని గుర్తించడం, ప్రాథమిక సదుపాయాలు కల్పించడం, దీర్ఘకాలిక నిర్వహణ కోసం ప్రణాళిక రూపొందించడం వంటి అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకోసం తగిన నిధులను వెంటనే కేటాయించవలసిందిగా మంత్రి గారికి వినతి పత్రం అందజేశారు.



మంత్రి కొండా సురేఖ గారు ఎమ్మెల్యే అభ్యర్థనపై సానుకూలంగా స్పందిస్తూ, ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అశ్వారావుపేటలో ఎకో పార్క్ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనను పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పచ్చదనం పెంపు, అటవీ విస్తరణ, పట్టణ ప్రాంతాల్లో గ్రీన్ స్పేస్‌ల అభివృద్ధి వంటి కార్యక్రమాలను ప్రభుత్వం ప్రాధాన్యంగా తీసుకుంటోందని మంత్రి వివరించారు. అశ్వారావుపేట వంటి అభివృద్ధి చెందుతున్న పట్టణాల్లో ఇటువంటి ప్రాజెక్టులు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశం అనంతరం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు మాట్లాడుతూ, అశ్వారావుపేటను సమగ్రంగా అభివృద్ధి చేయడం తమ లక్ష్యమని చెప్పారు. రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, విద్య, వైద్య సేవలతో పాటు పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ప్రాజెక్టులకు కూడా సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన వెల్లడించారు.

## హోటళ్లపై పౌరసరఫరాల శాఖ దాడులు

- **24 గృహ వినియోగ సిలిండర్ల సీజ్**

**భద్రాచలం, మార్చి 20 డిడి9 వార్త**

భద్రాచలం పట్టణంలోని పలు హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లపై పౌరసరఫరాల శాఖ అధికారులు శుక్రవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జిల్లా పౌరసరఫరాల అధికారి ఆదేశాల మేరకు సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ (DT) జి. రాజులు, రాంబాబు మరియు తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది ఈ తనిఖీలు చేపట్టారు. వాణిజ్య అవసరాలకు కాకుండా, నిబంధనలకు విరుద్ధంగా హోటళ్లలో గృహ వినియోగ (డొమెస్టిక్) సిలిండర్లను వాడుతున్నట్లు గుర్తించిన అధికారులు, ఏకకాలంలో దాడులు చేసి 24 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. సీజ్ చేసిన సిలిండర్లను తదుపరి భద్రత నిమిత్తం స్థానిక గ్యాస్ ఏజెన్సీకి అప్పగించారు. ఈ సందర్భంగా సివిల్ సప్లైస్ డీటీ జి. రాజులు మాట్లాడుతూ.. హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల నిర్వాహకులు కేవలం కమర్షియల్ సిలిండర్లను మాత్రమే వాడాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి గృహ అవసరాల సిలిండర్లను వాణిజ్య పనులకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు



## పిపిఎల్ సీజన్–4లో క్రీడాకారులకు ఘన సత్కారం

**మొయినాబాద్, మార్చి 20(డిడి9వార్త):**

మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద మంగళారం 16వ వార్డ్ కౌన్సిలర్ జంగం గీత వానజాక్షి సంజీవరావు ముఖ్య అతిథిగా పాల్గొని పిపిఎల్ సీజన్-4 గవర్నమెంట్ క్రికెట్ ప్లేయర్స్‌ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా గెలిచిన, ఓడిన జట్లకు సమానంగా బహుమతులు అందజేశారు. క్రీడలు ఆడడం ద్వారా ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా స్నేహబంధాలు మరింత బలపడతాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి క్రీడా కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తూ యువతను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పి. సంజీవరావు, మాజీ ఎంపీటీసీ యాదయ్య, పి. యాదయ్య, పి. కుమార్, పి. సురేష్ కుమార్, జై వెంకటయ్య, జై రాజారావు, అశోక్, నాగేష్, వెంకటయ్య, సంజు తదితరులు పాల్గొన్నారు. అలాగే అన్ని క్రికెట్ ప్లేయర్స్ ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## ఓకొక్కటిగరామాలయ అభివృద్ధిపనులు,,,!!

- **భక్తులకు నీటిసౌార్యంకోసం నల్లాలు ఏర్పాటు,,,**
- **ఆలయకమిటి,,గ్రామస్తుల సేవలందించెను,,,**
- **రామాలయకమిటిచైర్మేన్ కోడిసతీష్ చేయుత,,,**

**ఏటూరునాగారం క్రైం డిడి9వార్త మార్చి20**

భక్తులపూజకోసం ఆలయానికి వస్తెనీళ్లసౌకర్యం ఉండాలనె ఉద్దేశ్యంతొ కొత్తగా ఎన్నుకోబడిన చైర్మెన్ పనులుచేయడం ప్రారంభించారు మండలంలొని కాటాపురంలొ ఉన్నటువంటి రామాలయం గుడిముందట శుక్రావారం మినిస్టర్ ట్యాంకునకు నల్లాలను కమిటిచైర్మెన్ ఓర్పాటుచేయించారు కమిటిసబ్యులు, గ్రామస్తులు, పెద్దమనుషులు ఈపనులకు తమసేవలను అందించారు గుడికిభక్తులు పూజకోసం వస్తె చేతులు, కాళ్లు శుభ్రం చేసుకుని గుడిలోకి పోవచ్చును ఇకనుంచి ఒకొక్కటిగా అభివృద్ధి పనులు చోసెందుకు బంగారు బాటలు వేసెందుకు పూనుకుంటున్నారు అందరిసాకారం ఉంటెనె పనులుముందుకు సాగుతాయి ఉదయం కమిటిచేర్మెన్ కోడిసతీష్ కుమార్ కమిటి ఉపాద్యక్షుడు కార్యదర్శి, వర్కింగ్ ప్రసిడెంటు కమిటుసబ్యులు రామాలయంలొ అయ్యగారుషన్ముకచారిచేత పూజలుచేయించారు ఏడాదిపొడవున అంతామంచె జరగాలని సూతారామలక్ష్మణులను కోరుకున్నారువేళావిశేషం ఏమిటొ కాని ఎన్నికై మూడురోజుల్లోనె పనులు ప్రారంభించడం రాత్రి అయినప్పటికి



అందరు ఉండి పనులుపూర్తిచేయడం అదృష్టంగానె భావిస్తున్నారు,

## చీకట్లు పోయేలా చిన్నమంగళారంలో ఇఫ్తార్ విందు

- **పండ్లు పంచుకుంటూ పెరిగిన బంధం మనసులు కలిపిన మధురమైన సందేశం**
- **మతాలు వేరైనా మనసులు ఒక్కటే అని చిన్నమంగళారం చెప్పిన గొప్ప సత్యం**
- **ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యమని మొయినాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల మాజీ ఉపాధ్యక్షుడు గన్నేపాగ నర్సింగ్ రావు వెల్లడి**



**మొయినాబాద్ మార్చి 20(డిడి9వార్త):**

రంజాన్ పర్వదినం సందర్భంగా మొయినాబాద్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల ఉపాధ్యక్షుడు గన్నేపాగ నర్సింగ్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు ఆత్మీయత, సోదరభావంతో బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులతో పాటు గ్రామ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు వివిధ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సామాజిక ఐక్యతను ప్రతిబింబించారు. ఇఫ్తార్ సమయంలో పాల్గొన్నవారు ఒకరికి ఒకరు పండ్లు తినిపించుకుంటూ ప్రేమ, పరస్పర గౌరవాన్ని చాటుకున్నారు. కార్యక్రమం అంతటా స్నేహపూర్వక వాతావరణం నెలకొని అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా గన్నేపాగ నర్సింగ్ రావు మాట్లాడుతూ, రంజాన్ మాసం కేవలం ఉపవాసానికి మాత్రమే కాకుండా సహనం, దాతృత్వం, మనుషుల మధ్య ప్రేమను పెంపొందించే పవిత్ర కాలమని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా, సోదరభావంతో జీవించడం ద్వారా శాంతి, అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మనుషుల మధ్య దూరాలను తొలగించి, హృదయాలను దగ్గర చేసే వేదికలుగా నిలుస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.



మతాలు వేరైనా మనసులు ఒక్కటే అని, చీకట్లు తొలగి పోయేలా చిన్నమంగళారంలో ఇఫ్తార్ విందు జరిగిందని ఆయన అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు ఈ విందును అభినందిస్తూ, ఇలాంటి ఐక్యతా కార్యక్రమాలు మరింత కొనసాగాలని ఆకాంక్షించారు.

### క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన

## డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు

**వనపర్తి మార్చి 20(డిడి9వార్త):**

వనపర్తి మండలం చిన్న గుంటపల్లె గ్రామంలో ఉగాది పండుగను పురస్కరించుకొని స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. టోర్నమెంట్ చివరి రోజు బహుమతుల ప్రధానోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పాల్గొన్నారు. టోర్నమెంట్ విజేతలుగా నిలిచిన మణిగిల్ల టీం కు 40,000/రూపాయల నగదును, షీల్డ్ ను చిన్నారెడ్డి బహుకరించారు. రన్నర్ అఫ్ గా నిలిచిన చిన్నగుంటపల్లె టీంకు 25,000/రూపాయల నగదును,షీల్డ్ ను చిన్నారెడ్డి బహుకరించారు.చిన్నారెడ్డి మాట్లాడుతూ... క్రికెట్ కు ప్రపంచవ్యాప్తంగా మంచి ఆదరణ ఉందని, ప్రపంచ క్రికెట్ టోర్నమెంట్ లో భారత మహిళా జట్టు, భారత పురుషుల జట్టు ప్రపంచ విజేతలుగా నిలిచారని అన్నారు. భారతదేశంలో నిర్వహిస్తున్న ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ వల్ల గ్రామీణ స్థాయిలో ఉన్న క్రీడాకారులను వెలికి తీసి జాతీయస్థాయిలో ఆడే విధంగా ఐపీఎల్ టోర్నమెంట్ ఉపయోగపడుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒలంపిక్స్ క్రీడలను కూడా రాష్ట్రంలో నిర్వహించాలని కోరుతున్నారని అన్నారు. ఒలంపిక్స్ లో భారతదేశ క్రీడాకారులు పథకాలు సాధించే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ నిర్వహించి ప్రతిభ గల క్రీడాకారులను తయారు చేస్తుందని అన్నారు. క్రీడాకారులు స్నేహభావంతో మెలిగి క్రీడా స్ఫూర్తిని చాటాలని అన్నారు. క్రీడాకారులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి పౌష్టిక ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్త కాపు శివసేన రెడ్డి వనపర్తి నియోజకవర్గానికి స్పోర్ట్స్ స్కూల్ తీసుకువచ్చే ఈ నియోజకవర్గంలో క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. చిన్న గుంటపల్లె వివేకానంద యూత్ నిర్వహించే స్వచ్ఛమైన కార్యక్రమాలను తెలుసుకొని వివేకానంద యూత్ ను,టోర్నమెంట్ నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి మండల్ మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, వనపర్తి జిల్లా ఏఐపిసి అధ్యక్షులు నాగార్జున, వనపర్తి మండల్ కిసాన్ సెల్ అధ్యక్షుడు రామేశ్వర్



రెడ్డి, వనపర్తి మండల్ ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్, వనపర్తి మండల్ వైస్ ఎంపీపీ సురేష్ గౌడ్, సీనియర్ నాయకులు ఎత్తం పెద్ద కోటయ్య, పాండురావు, బాలచంద్రి, రఘు, సిరివాటి సురేష్, రాంజీ నాయక్, శివకుమార్, చంద్రకాంత్, భాస్కర్, లక్ష్మయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.